RNI : APTEL/25/A0108

# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 28, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 2, /- శుక్రవారం - 01 - మే - 2026

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898


## ఆమె వేదనను ఏదీ పూడ్చలేదు.. 15 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసులో కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం




ఆమె పడిన వేదనను ఏదీ భర్తీ చేయలేదని చీఫ్ జస్టిస్ వ్యాఖ్య

కోర్టు తీర్పును సవాలు చేసే హక్కు ప్రభుత్వానికి లేదని స్పష్టీకరణ

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు




ఆపరేషన్ సిందూర్ నిలిపివేత భారత్ సొంత నిర్ణయమని వెల్లడి

అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్న రాజ్‌నాథ్ సింగ్

ఆపరేషన్ నిలిపివేయడం వెనుక వ్యూహం ఉందన్న కేంద్రమంత్రి

## అమెరికాతో పాకిస్థాన్ డబుల్ గేమ్?.. ఇరాన్‌కు అండగా కీలక నిర్ణయం!




అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్

ఇరాన్‌తో వాణిజ్యం కోసం ఆరు భూమార్గాలను తెరిచిన పాక్

ట్రంప్ 'గరిష్ఠ ఒత్తిడి' వ్యూహాన్ని దెబ్బతీసే చర్యగా విమర్శలు




## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్

కొత్త డీజీపీగా బాధ్యతలను స్వీకరించిన సీవీ ఆనంద్

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీ

శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకుండా పనిచేస్తానని సీఎంకు హామీ




## 23 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం
- వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 41 కీలక అంశాలకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్
- అమరావతి నిర్మాణ పనులు, కరకట్టకు నిధులు, పోలవరం నిర్వాసితులకు లబ్ధి
- పలు సంస్థలకు భూ కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పరిపాలన ఆమోదం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు శాఖలకు సంబంధించి మొత్తం 41 కీలక అంశాలపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. మిగతా..2లో

# 'టెన్త్'లో ఫలించిన లోకేష్ వ్యూహం..

## 100 రోజుల ప్లాన్ తో మెరుగైన ఫలితాలు

- ★ ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదల
- ★ విద్యాశాఖ అమలు చేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక
- ★ సమష్టి కృషితోనే మెరుగైన ఫలితాలు సాధించామన్న మంత్రి లోకేష్
- ★ గతేడాది 81.1% ఉత్తీర్ణత నమోదు కాగా, ఈసారి 85.25 శాతానికి చేరిక
- ★ ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉత్తీర్ణత 72.8% నుంచి 78.39 శాతానికి మెరుగుదల
- ★ ఫలితాల్లో బాలుర కంటే బాలికలు 5.22 శాతం అధిక ఉత్తీర్ణత




అమరావతి: పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించడం అనేది ఐకమత్యంగా, అంకితభావంతో సాధించిన సమష్టి విజయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, అయితే అమలు చేసిన ప్రణాళికలు విజయవంతం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, మిగతా..2లో



## టీడీపీ మహానాడు వేదికపై వీడని ఉత్కంఠ

మోదీ పర్యటన ఎఫెక్ట్.. మహానాడు వేదికపై ఉత్కంఠ..

శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు మార్పు?

శ్రీకాకుళం బదులు నెల్లూరులో నిర్వహించే యోచనలో అధిష్ఠానం

ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో మార్పుపై టీడీపీలో చర్చ

నెల్లూరులో అనువైన ప్రాంతాలపై పార్టీ నేతల పరిశీలన

వేదిక మార్పుపై త్వరలో సీఎం చంద్రబాబు తుది నిర్ణయం

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే వార్షిక 'మహానాడు' వేదికపై మిగతా..2లో

# అమరావతిపై వైసీపీ దుష్ప్రచారాన్ని ఎదుర్కోండి

## కేబినెట్ సమావేశంలో మంత్రులకు చంద్రబాబు పలు సూచనలు

- ➢ మంత్రుల సింగపూర్ పర్యటనపై వైసీపీ విమర్శలను ఖండించిన చంద్రబాబు
- ➢ సింగపూర్ మరెవరికీ ఇవ్వని అవకాశాన్ని ఏపీకి ఇచ్చిందని వెల్లడి
- ➢ అమరావతిలోని భవనాలను ప్రపంచ స్థాయిలో నిర్మిస్తున్నామన్న సీఎం
- ➢ ఏఐ, ఐటీపై మంత్రులు అవగాహన పెంచుకోవాలని సూచన
- ➢ జలధార, జల హారతి, సూర్యఘర్ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలని ఆదేశం



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులకు ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మంత్రుల సింగపూర్ పర్యటన, అభివృద్ధి పనులపై ప్రతిపక్షం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని సూచించారు. మంత్రుల సింగపూర్ పర్యటనపై వైసీపీ చేస్తున్న విమర్శలను సీఎం తీవ్రంగా ఖండించారు. సింగపూర్ ప్రభుత్వం మరెవరికీ మిగతా..2లో



## లోకేష్ 100 రోజుల ప్రణాళిక ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపింది

### హోంమంత్రి అనిత

పదో తరగతి ఫలితాలపై మంత్రి లోకేష్‌ను ప్రశంసించిన హోంమంత్రి అనిత

లోకేష్ 100 రోజుల ప్రణాళిక సత్ఫలితాలనిచ్చిందని వెల్లడి

గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం 81.14 శాతం నుంచి 85.25 శాతానికి పెరిగిందని హర్షం

పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని వెల్లడి

ఫెయిలైన విద్యార్థులు నిరాశ చెందవద్దని సూచన

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన పదో తరగతి ఫలితాలపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## నేడు కృష్ణా జిల్లాలో చంద్రబాబు పర్యటన...

శుక్రవారం కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

పమిడిముక్కలలో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం

మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ప్రత్యేక ముఖాముఖి

గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభించనున్న చంద్రబాబు

ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పింఛన్లు అందించి వారితో ముచ్చటించనున్న ముఖ్యమంత్రి



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (మే 1) శుక్రవారం కృష్ణా జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఒకే రోజు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా మిగతా..2లో




## మాజీ డీజీపీ శివధర్ రెడ్డిపై నూతన డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసలు

32 ఏళ్ల సర్వీసులో శివధర్ రెడ్డి సాధించిన విజయాలను కొనియాడిన సీవీ ఆనంద్

నక్సలిజం ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఆయన పోషించిన పాత్రపై ప్రశంసలు

ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు పోలీసు కుటుంబాలకు ఎంతో మేలు చేశాయన్న నూతన డీజీపీ

# మోదీ హైదరాబాద్ పర్యటన..

## కీలక విషయాలను వెల్లడించిన కిషన్ రెడ్డి

మే 10న హైదరాబాద్ వస్తున్న ప్రధాని మోదీ

రాష్ట్రంలో రూ. 7,823 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్న కిషన్ రెడ్డి

రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ మే 10వ తేదీన తెలంగాణలో పర్యటించనున్నట్లు ఆయన మీడియాకు తెలియజేశారు. మిగతా..2లో




## ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులకే ప్రాధాన్యమా?: షర్మిల

రాష్ట్రంలో ఇంధన కొరతపై ప్రభుత్వంపై వైఎస్ షర్మిల విమర్శలు

ప్రజలు, రైతులను కాదని కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణ

అమరావతి కాంట్రాక్టర్ల కోసం డీజిల్ కోరడాన్ని తప్పుబట్టిన షర్మిల

ముందు ప్రజలకు ఇంధనం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్

## రైతు బజార్‌లో ఖచ్చితంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 30:- అన్ని రైతు బజార్‌లో ఖచ్చితంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైతు బజార్ లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై మార్కెటింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులన్నింటినీ శానిటేషన్ పరంగా, ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో మెరుగు పరచాలన్నారు. మార్కెట్ యార్డ్ లో ఎక్కడైనా మౌలిక, తదితర సమస్యలు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలన్నారు. ప్రజలకు మేలు జరిగే విధంగా అధికారులు పని చేయాలన్నారు. ఏం చేస్తే రైతులకు మేలు జరుగుతుంది అనేది చూడాలన్నారు. మనం ఉన్నది కేవలం రైతులకు మేలు చేయడానికి మాత్రమే అన్నారు. టాయిలెట్ లు, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లు, సిసి కెమెరా లు అన్ని పని చేస్తుండాలన్నారు. రైతు బజార్లలో స్థలం కేవలం రైతులకు మాత్రమే ఉండాలన్నారు. హోల్ సేల్ లో కొనుగోలు చేసే దళారులకు ఎందుకు చోటు ఇస్తున్నారని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారుల మీద అసహనం వ్యక్తం చేశారు. రైతు బజార్ లో కేవలం స్టాల్ రైతులకు మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరం అయితే పోలీస్ అధికారుల సహాయం తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులకు సూచించారు. రైతు బజార్లలో స్థలం చాలా తక్కువగా ఉందని, మంజూరైన విస్తరణ పనులకు సంబంధించిన పనులు ఏ దశలో ఉన్నాయని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి, కర్నూలు రైతు బజార్ అధికారిని కళ్యాణి, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు రైతు బజార్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాచ్ డాగ్ కమిటీల ద్వారా వాగులు, వంకలు పరిరక్షించండి



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 30: వాచ్ డాగ్ కమిటిల ద్వారా వాగులు, వంకలు పరిరక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో వాగులు, వంకలు సంరక్షించే వాచ్ డాగ్ కమిటి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... కర్నూలు నగరంలోని ఐదు ప్రాంతాల్లో అక్రమంగా నివాసం ఏర్పరుచుకున్న వారిని గుర్తించి, వారి నివాసాలను తొలగించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే అర్హులైన వారికి టిడ్కో గృహాలు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కల్లూరు మండలంలో మొత్తం 337 మంది నివాసితులు ఉండగా, అందులో 79 మందిని ఇప్పటికే ఖాళీ చేయించామని తెలిపారు. ఇంకా సుమారు 200 మంది మిగిలి ఉన్నారని, వారిలో 120 మందికి టిడ్కో గృహాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 80 మంది నివాసం లేని అర్హులకు కూడా గృహాలు కల్పించి, సంబంధిత భూములను పరిరక్షించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కోడుమూరు, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో కూడా సంయుక్త తనిఖీలు నిర్వహించి, అన్యాక్రాంతమైన భూములను పూర్తిగా రక్షించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు , కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవికుమార్, ఎమ్మిగనూరు తహసిల్దార్ శ్రీనివాసులు , ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ , ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు , ఆదోని తహసీల్దార్ శేశపణి , ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి , కర్నూలు ఆర్డీవో ఆఫీస్ ఏవో హాజరయ్యారు.

## వేసవి సెలవుల్లోనే 'మన బడి-మన భవిష్యత్తు' పనులు పూర్తి చేయాలి




నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 30:- జిల్లాలో అమలవుతున్న మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వందేమాతరం సమావేశ మందిరంలో మన బడి - మన భవిష్యత్తు పెండింగ్ పనులపై సంబంధిత ఎంఈఓ లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, మన బడి - మన భవిష్యత్తు కార్యక్రమం కింద రెండో విడతలో మంజూరై ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఈఓలు మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో సుమారు 868 పాఠశాలల్లో వివిధ మౌలిక వసతుల పనులు ఇంకా పూర్తి కావాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పనుల పూర్తి కోసం దాదాపు రూ. 12.34 కోట్లు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి సదుపాయం, విద్యుద్దీకరణ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం కింద అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ మరియు ఎలిమెంటరీ పాఠశాలల్లో పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను సర్వ శిక్షా అభియాన్ పథకం కింద అమలు చేస్తున్నామని వివరించారు. పాఠశాలల అభివృద్ధి ద్వారా విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా, విద్యార్థులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

## జనన - మరణ నమోదు వ్యవస్థను క్రమబద్ధీకరించాలి



నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 30:- జిల్లాలో జనన, మరణ నమోదు వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులతో ఐడీసీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు జనన, మరణ వివరాలను సమయానికి మున్సిపాలిటీలు మరియు గ్రామ పంచాయతీలకు అందజేసే విధంగా డేటా రిపోర్టింగ్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లి డిశ్చార్జ్ సమయంలో శిశు వు పేరు లేకుండానే జనన సర్టిఫికేట్ జారీ చేయాలని, అయితే ఒక సంవత్సరంలోపు శిశువు పేరును ఉచితంగా చేర్చే సదుపాయం కల్పించాలన్నారు. ఒక సంవత్సరం తర్వాత జనన లేదా మరణ ధృవపత్రాల జారీకి తప్పనిసరిగా ఆర్డీఓ అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రుల నుండి ఆన్‌లైన్ ద్వారా మున్సిపాలిటీలకు చేరే సమాచారం ఆలస్యమవుతున్న దృష్ట్యా, దానిని సమయపాలనతో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలో అంత్యక్రియలకు సంబంధించిన సమాధి ధృవపత్రాలను పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంభవించే మరణాలను 7 రోజుల్లోపు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి జనన, మరణ నమోదుకు సంబంధించి సీఆర్ఎస్ ఫారమ్-1, ఫారమ్-2లను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. 30 రోజుల తర్వాత నుండి ఒక సంవత్సరం లోపు నమోదయ్యే జనన, మరణ ధృవపత్రాలను జిల్లా జనన మరణ నమోదు అధికారి (డీఎంహెచ్ఓ) అనుమతితో జారీ చేయవచ్చని, ఇందుకు ఎంఆర్ఓ ప్రక్రియ అవసరం లేదన్నారు. అవసరమైన సీఆర్ఎస్ ఫారమ్‌లు డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, వాటిని సేకరించుకోవాలని కలెక్టర్ వివరించారు. అలాగే ఆసుపత్రికి తీసుకువచ్చే ముందు మరణించిన కేసుల్లో, అంత్యక్రియలు జరిగే ప్రదేశంలోనే మరణ ధృవపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ, డా. వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

### విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 30: ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత విద్య వైపు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. గురువారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విద్యార్థులను సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును మధ్యలో వదలకుండా కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటికే మీరు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని, ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నిరక్షరాస్యత, వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుంచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ, మాస్టర్స్ వరకు చదువును కొనసాగించాలని, ఆర్థిక లేదా ఆరోగ్య, ఎన్ని సమస్యలు వచ్చినా విద్యను ఆపకూడదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని, మొబైల్ ఫోన్ను మంచి సమాచారాన్ని పొందడానికి ఉపయోగించుకోవాలని, దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తపడాలని సూచించారు. టెక్నాలజీ మన అభివృద్ధికి ఉపయోగపడే సాధనమని, దానిని సక్రమంగా వినియోగించడం ద్వారా మరింత విజ్ఞానం సంపాదించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పే మార్గదర్శకాలను పాటించడం ఎంతో ముఖ్యమని, విద్యార్థి దశలోనే కష్టపడి చదవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానికి అనుగుణంగా సాధన చేయాలని సూచించారు. హార్డ్ వర్క్‌తో పాటు స్మార్ట్ వర్క్ కూడా సమతుల్యంగా ఉండాలని, ఇంటెలిజెన్స్‌తో కూడిన కృషి ఉంటేనే వివిధ రంగాల్లో విజయాలు సాధించగలమని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన అనేక మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని, చదువుకు పేదరికం ఎప్పటికీ అడ్డంకి కాదని పేర్కొన్నారు. మంచి కెరీర్ గైడెన్స్ అందుబాటులో ఉందని, విదేశాల్లో కూడా ఉన్నత విద్యకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తాము చదివిన కాలంలో అవకాశాలు పరిమితంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం విద్యార్థులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తమ భవిష్యత్తును నిర్మించుకునే దిశగా నిబద్ధతతో కృషి చేస్తే విజయాలు తప్పక మీవేనని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో విద్యార్థులు చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యలకు పాల్పడడం అత్యంత విచారకరమని అన్నారు. చదువుల్లో విఫలమవడం జీవితంలో అంతిమం కాదని, ప్రతి వైఫల్యం మనకు ఒక పాఠాన్ని నేర్పుతుందని తెలిపారు. ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని, అది చట్టపరంగా కూడా నేరమని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు, ఒత్తిడులు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా స్నేహితులతో మాట్లాడి పరిష్కారం కనుగొనాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే తప్పులను సరిదిద్దుకుని, భవిష్యత్తులో అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆడపిల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ చదువును మధ్యలో ఆపకూడదని, విద్యే వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే, రాబోయే రోజుల్లో మీరు చదువుకున్న అదే కళాశాలకు ముఖ్య అతిథులుగా తిరిగి రావాలని పేర్కొన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల, మైనార్టీ ఇంటర్మీడియట్, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన షైనింగ్ స్టార్స్ తొమ్మిది మంది విద్యార్థులు షేక్ అబ్దుల్ రహిమాన్, కల్బీ ముఖేష్, సెట్టెప్ప దీపిక, పణ్యం అలీహ సుల్తానా, బీరేపల్లి మౌళ్య, కూరపాటి హేమంతి, పింజారీ దౌలసాబ్, షేక్ ఆఫ్రిన్, గుడిసే చందన విద్యార్థులతో పాటు జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కూడా సన్మానించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సురేష్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, ఇంటర్మీడియట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ శ్రీదేవి, సమగ్ర శిక్ష ఏపీసి లోకరాజు , కళాశాలల ప్రిన్సిపాల్ లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ ల పూర్తి జాబితా సమర్పించాలి



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 30: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్. ఐ. ఆర్.) పెండింగ్ లో ఉన్న మ్యాపింగ్ పనులు పూర్తి చేయాలని, పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో పాణ్యం నియోజకవర్గం సంబంధించిన ఫారం -6, ఫారం - 7, ఫారం - 8, ఎస్.ఐ.ఆర్ సంబధిత ఎన్నికల అంశాలపై పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఎన్నికల అధికారి నూరుల్ ఖమర్ మాట్లాడుతూ...ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బి. ఎల్ ఏ లు ) తమకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా ఇప్పటివరకు సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 30 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వాటిలో కొంతమంది ఓటర్లు పక్క నియోజకవర్గాలకు సంబంధించినవారని గుర్తించినట్లు వివరించారు. అలాగే, ఓటరు నమోదు మరియు సవరణకు సంబంధించిన ఫారం-6, ఫారం-7 దరఖాస్తులు అధికంగా వస్తున్నాయని పేర్కొన్నారు. ఫారం-7 కింద ఇప్పటివరకు సుమారు 2800 ఓటర్ల తొలగింపు (డిలీషన్) ప్రక్రియ పూర్తి చేయబడిందని, అందులో 1900 మంది డబుల్ ఓటర్లుగా గుర్తించి, వారి అభ్యర్థన మేరకు ఒక చోట ఉన్న ఓటును తొలగించినట్లు తెలిపారు. అదేవిధంగా, స్థిర నివాస మార్పు (పర్మనెంట్ షిఫ్టింగ్) కారణంగా కొంతమంది ఓటర్లు జాబితా నుంచి తొలగించబడినట్లు చెప్పారు. అలాగే సుమారు 350 మంది మరణించిన ఓటర్ల పేర్లు కూడా జాబితా నుంచి తొలగించినట్లు వివరించారు.ఇంకా, ఫారం-6 ద్వారా సుమారు 4000 మంది కొత్త ఓటర్లు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో, ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు మరియు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, సహకరించాలని కోరారు. గత సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన విధంగా కళాశాలలో ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సమావేశానికి కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు , పాణ్యం ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ అనురాధ , ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం ఇన్చార్జి తహసీల్దారులు , రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి ప్రతినిధి రామ్మోహన్ రెడ్డి , తెలుగుదేశం నుండి యశ్వంత్ రెడ్డి , వైఎస్ఆర్పిపి నుండి సురేష్ , జనసేన నుండి మంజునాథ్ తదితరులు హాజరయ్యారు.

## కొన్ని ఏళ్ల నిరీక్షణకు తెర, 22 ఏ భూ సమస్యల పరిష్కారం!



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 30:- జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 22ఏ భూ సమస్యలను పరిష్కరించి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి లబ్ధిదారులకు స్వయంగా తొలగింపు ఉత్తర్వులను అందజేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో 22 ఏ భూ సమస్యల పరిష్కారం చేసిన రైతులకు 22 ఏ తొలగింపు ఉత్తర్వులను కలెక్టర్ రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు ఇప్పుడు కొలిక్కి రావడంతో బాధితుల ముఖాల్లో చిరునవ్వులు విరిశాయన్నారు. భూ సమస్యల పరిష్కారంలో ఎవరైనా అధికారులు లంచం అడిగారా అని కలెక్టర్ ఆరా తీయగా.. "ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, అధికారులు చాలా బాగా సహకరించారు" అని ప్రజలు బదులిచ్చారు.. వీఆర్ఓ, సర్వేయర్లు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సరైన మార్గదర్శకత్వం చేయడంతో ప్రక్రియ సులువుగా పూర్తయినట్లు లబ్ధిదారులు కలెక్టర్ తెలిపారు. కొన్ని ఏళ్ల పెండింగ్ సమస్యలు ఇంత వేగంగా, అవినీతికి తావు లేకుండా పరిష్కారం కావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయన్నారు. 22 ఏ లో ఉన్న భూములను తొలగించుకోవడానికి మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే ప్రక్రియ గురించి ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. తాము కూడా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ఎంతమంది సమస్యలు పరిష్కారమయ్యాయి అని నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలు సంతృప్తిగా ఉండాలనే విషయాన్ని చెప్పారన్నారు. రెవెన్యూ శాఖపై ఉన్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 22 ఏ భూముల డెలిషన్లు ఖచ్చితంగా జరగాలన్నారు. కొన్ని చోట్ల పట్టా భూములను ఇనామ్ భూములుగా మార్చిన సందర్భాలు ఉన్నాయని, దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అటువంటి 36,000 కేసులను పరిష్కరించాము అన్నారు. ఇంకా ఎవరికైనా ఇలాంటి భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, రికార్డులు సరిచూసి, నిజమైతే తప్పకుండా పరిష్కరిస్తాం అని కలెక్టర్ తెలిపారు. గతంలో భూమి రికార్డులలో "గవర్నమెంట్" అని పడిపోవడం వల్ల, రైతులు తమ సొంత భూమిని అమ్ముకోవడానికి, తాకట్టు పెట్టడానికి లేదా పిల్లల చదువుల కోసం లోన్ తీసుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఆ సమస్యలు అన్ని పరిష్కారం అయ్యాయన్నారు. దాదాపు 36,000 కేసులను పరిష్కరించి, ఆ భూములను తిరిగి రైతుల పేరు మీదకు మార్చడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆ భూమి మళ్ళీ వారి సొంతం కావడం వల్ల అమ్మాయిల పెళ్లిళ్లకు లేదా ఇతర అవసరాలకు వారు ఆ భూమిని వినియోగించుకోవచ్చు అన్నారు. భూమి రికార్డులు సరికావడం వల్ల 'అన్నదాత సుఖీభవ' వంటి ప్రభుత్వ పథకాల డబ్బులు కూడా మళ్ళీ రైతుల ఖాతాల్లో పడుతున్నాయన్నారు. ఈ మార్పుల గురించి అందరికీ తెలియజేయాలని, దీనివల్ల ఇంకా ఎవరైనా ఇబ్బంది పడుతుంటే వారు కూడా ముందుకు వచ్చి తమ భూమి రికార్డులను సరిచేయించుకుంటారని అధికారి సూచించారు. అనంతరం లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కొన్ని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమ భూ చిక్కులు ఇప్పుడు పరిష్కారమవ్వడంపై ప్రజలు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నవంబర్ మరియు ఈ ఏడాది ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్న మాకు కూడా తక్కువ సమయంలోనే న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.. రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మే 9న ముఖ్యమంత్రి పర్యటన

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



జలుమూరు, మహి న్యూస్, ఏప్రిల్ 30: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మే 9న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జలుమూరు మండలం ఆక్కురాడ పంచాయతీలో గురువారం ఆయన ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్ స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పాస్ బుక్కుల పంపిణీ ప్రక్రియ అత్యంత పారదర్శకగా జరగాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలని స్పష్టం చేశారు. ఒక్కటి కూడా మిస్ కాకూడదని సిబ్బందిని హెచ్చరిస్తూ, వివరాల నమోదులో అత్యంత జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే జలధార జల హారతి కి సంబంధించి గ్రామంలో జరుగుతున్న పనులను కూడా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి తెలిపారు. సభా ప్రాంగణం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా పార్కింగ్ జోన్లను నిర్ధారించామని, ఎక్కడా తోపులాటలు జరగకుండా బారికేడ్ల నిర్మాణం చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. వివిఐపిల రాక, ప్రజల రాకపోకల విషయంలో ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాలని, శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సచివాలయ సిబ్బందితో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూనే, ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. సీఎం పర్యటనకు ముందు జరిగే సాధారణ కసరత్తులో భాగంగా.. లబ్ధిదారుల జాబితా ప్రదర్శన, సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, నీడ వంటి సౌకర్యాల కల్పనపై జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి సమీక్షించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష ,వివిధ శాఖల అధికారులు, తాసిల్దార్ జన్ని రామారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు హత్యపై నిరసన

## దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్.




గాలివీడు:ఏప్రిల్ 30(మహి న్యూస్): చిత్తూరు జిల్లా వీ.కోటలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యపై గాలివీడు జర్నలిస్టులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన అనంతరం ఆర్.ఐ భవానీ శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ, జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన రౌడీషీటర్ తమిమ్‌తో పాటు సహకరించిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే విలేకరులపై ద్వేషం పెంచుకుని హత్యలకు పాల్పడటం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఉదయం వాకింగ్‌కు వెళ్లిన జర్నలిస్టును అతి కిరాతకంగా వేట గొడ్డళ్లతో హత్య చేయడం అమానుషమని, ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పది ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

రాయచోటి మహిన్యూస్ ఏప్రిల్ 30: పది ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల మంచి ప్రతిభ చూపినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం విడుదలైన ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన ఉదయ్ కుమార్ అనే విద్యార్థి 584 మార్కులు, జబీయుల అనే విద్యార్థి 582 మార్కులు సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా 500 మార్కుల పైబడి 28 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కడప, మహి న్యూస్ ఏప్రిల్ 30 : గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల పరిస్థితిని తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ. శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో మే 22 నుండి 24 వరకు జరుగు రైతు పండుగ కార్యక్రమానికి సన్నద్ధం కండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



వైయస్సార్ కడప,మహి న్యూస్ ఏప్రిల్ 30: రైతులకు సాంకేతికతతో పంట దిగుబడి మార్కెట్ కు అనుసంధానం చేసే అంశాలపై అవగాహన కల్పించేందుకు మే 22 నుంచి 24 వరకు వైఎస్ఆర్ కడప



జిల్లాలో నిర్వహించనున్న రైతు పండుగ కార్యక్రమానికి సంబంధిత అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ నందు రైతు పండుగ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రైతు పండుగ కార్యక్రమాన్ని జిల్లాలో అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించేందుకు అవసరమైన సన్నాహ ఏర్పాట్లుప్రారంభించాలన్నారువ్యవసాయ,ఉద్యానవన, పశు సంవర్ధక,పట్టు పరిశ్రమ, మత్స్య శాఖ అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కొని రైతులు అధిక దిగుబడి సాధనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన, నాబార్డు, ఇతర బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందే సౌకర్యం,పండించిన పంటను మార్కెటింగ్ చేసే అంశాలపై అవగాహన,ఇలా రైతు పండుగ కార్యక్రమం రైతులకు మరింత లాభదాయకంగా మారేలా కార్యాచరణ ప్రణాళిక ను సిద్ధం చేయాలని ఆదేశించారు... ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని పి. రూఫీకి 572 మార్కులు.



పి. రూఫీ (572)

గాలివీడు:ఏప్రిల్30(మహి న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకుంటున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పి. రూఫీ (572)మార్కులు సాధించి అత్యధిక మార్కులతో



గాజుల శ్రీవాణి (570)


నిలిచింది.అలాగే నూలివీడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని గాజుల శ్రీవాణి (570) మార్కులు సాధించి ప్రతిభ చాటింది.ఉత్తీర్ణత శాతాల్లో కూడా ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు నమోదు చేశాయి. గాలివీడు, నూలివీడు జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్‌లు 89 శాతం ఉత్తీర్ణత సాధించగా, గాలివీడు గర్ల్స్ హైస్కూల్ 88 శాతం, కేజీబీవీ 86 శాతం ఫలితాలు సాధించాయి. అలాగే నూలివీడు, గాండ్లపల్లి హైస్కూల్‌లు 76 శాతం, గొట్టివీడు హైస్కూల్ 70 శాతం, గాలివీడు బాయ్స్ హైస్కూల్ 62 శాతం ఉత్తీర్ణతతో నిలిచాయి.ఇక ఈ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు పదుల సంఖ్యలో 500కి పైగా మార్కులు సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈసందర్భంగా ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేసిన మండల విద్యాధికారి పిల్లి నాగరాజు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని స్పష్టం చేశారు.

# పాఠశాలల పునఃప్రారంభం లోపే స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణలోకి రావాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మహి న్యూస్ ఏప్రిల్ 30 : జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులను పాఠశాలల పునఃప్రారంభం లోపు నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ భవన నిర్మాణాల పురోగతిపై.. సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలై.. జాతీయ స్థాయిలో అత్యుత్తమ పురస్కారంతో పాటు, ఇతర రాష్ట్రాలకు కూడా స్ఫూర్తినిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణాలను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల స్మార్ట్ కిచెన్ లద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి జిల్లాలో నిర్మాణంలో ఉన్న అన్ని స్మార్ట్ కిచెన్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఆయా మండలాల్లో వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. ఇందులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్మార్ట్ కిచెన్ లో ఏర్పాటు చేసే.. పరికరాల కోసం టెండర్, కొనుగోలు, ఆయా పాఠశాలలకు ఫుడ్ ట్రాన్స్ పోర్టేషన్ కు అవసరమైన వాహనాలు మొదలైన అంశాలపై సమీక్షించారు. నిర్మాణం, పరికరాల ఏర్పాటు తదితర అన్ని పనులను జూన్ 1వ తేదీలోపు పూర్తి చేసి కిచెన్ షెడ్స్ ను నిర్వహణలోకి తీసుకురావాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా కూడా



జాప్యం జరగకూడదని హెచ్చరించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు సద్వినియోగం. చేసుకునేలా సంతృప్తికరంగా నిర్వహణ జరగాలన్నారు. మండల గ్రామీణ స్థాయిలో మదర్స్ కమిటీలను కూడా ఏర్పాటు చేసి.. వారిని కూడా భాగస్వామ్యం చేయాల్సి వుందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా స్మార్ట్ ఫార్మింగ్ ఏర్పాటుకు ఆయా మండలాల్లో సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కిచెన్ గార్డెన్స్, కూరగాయల తోటల పెంపకం, కొనుగోలు సంబందిత అంశాలపై ఎపి సీఎన్ఎఫ్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో కేఎంసీ కమిషనర్ రాకేష్ చంద్రం, సిపిఓ హజరతయ్య, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసులు, డిఏవో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఉద్యాన శాఖ అధికారి



రవిచంద్ర బాబు, ఎల్డిఎం జనార్ధనం, నెడ్ క్యాప్ జిల్లా మెనేజర్ ఎల్లారెడ్డి, విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీ, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఆకాంక్ష జిల్లా ప్రోగ్రామ్ యాంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సేవలు

## ఎయిరోడ్రోమ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## జూన్‌లో ఎయిర్ పోర్టు కొత్త టెర్మినల్ ప్రారంభం

## భద్రత, మౌలిక సదుపాయాలు, అదనపు విమాన సర్వీసులపై దృష్టి




వై ఎస్ ఆర్ కడప, మహి న్యూస్ ఏప్రిల్ 30 : జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సర్వీసులు చేరువ కానున్నాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. ఎయిరోడ్రోమ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కడప ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, జూన్ మాసంలో కొత్త డొమెస్టిక్ టెర్మినల్ భవనాన్ని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. నూతన టెర్మినల్‌ను ప్రారంభించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. టెర్మినల్ ప్రారంభానికి ముందే అవసరమైన విద్యుత్ సరఫరా, నీటి సౌకర్యం, భద్రతా సిబ్బంది అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. విమాన భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలకు చీజులు కఠినంగా ఇవ్వాలని, ఎత్తైన భవనాలపై రెడ్ అబ్స్ట్రక్షన్ లైట్లు తప్పనిసరిగా అమర్చాలని పేర్కొన్నారు. పక్షుల ప్రమాదాన్ని నివారించేందుకు చెత్త నిర్వహణ, పందుల పెంపకం, నీటి గుంతల నియంత్రణపై స్థానిక సంస్థలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్ భద్రతకు సంబంధించి, రాష్ట్ర పోలీస్ విభాగం పరిమితి భద్రతను బలోపేతం చేయాలని, పరిసర ప్రాంతాల్లో నివసించే వ్యక్తుల నేపథ్యాన్ని పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా ప్రముఖుల రాకపోకల సమయంలో ప్రజల రద్దీ నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రన్‌వే విస్తరణ మరియు ×ూా వ్యవస్థ ఏర్పాటు కోసం సేకరించిన భూముల్లో పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఎమర్జెన్సీ యాక్సెస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు రోజువారీ, చెన్నై మరియు విజయవాడకు ప్రత్యామ్నాయ రోజుల్లో విమాన సర్వీసులు నడుస్తున్నాయని, కొత్త టెర్మినల్ ప్రారంభం తర్వాత మరిన్ని విమాన



మార్గాలను ప్రారంభించేందుకు ఎయిర్‌లైన్స్‌తో చర్చలు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా, ఎయిర్‌పోర్ట్ భద్రతకు ముప్పు కలిగించే అడవి జంతువులను తొలగించేందుకు అటవీ శాఖతో కలిసి చర్యలు చేపట్టాలని సూచించారు. ೊూా× భూముల మ్యూటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్ భద్రతా అంశాల్లో హైజాక్ వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఏ పరిస్థితిలోనైనా వెంటనే స్పందించేలా కంటెంజెన్సీ ప్రణాళికలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్, ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు, పోలీసు, రెవెన్యూ, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో భారతీ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



రాయచోటి, మహిన్యూస్, ఏప్రిల్ 30 : గురువారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో రాయచోటి పట్టణ కేంద్రంలోని జగదాంబ సెంటర్లో గల భారతి స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ బసిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాష్, మమత అనే విద్యార్థులు 581 మార్కులు సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు, 54 మంది




విద్యార్థులకు గాను 34 మంది విద్యార్థులు 500మార్కులు పైన సాధించినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి, అమర్నాథ్ రెడ్డి అభినందించారు.

# లవిష్ హోమ్ ఇంటీరియర్స్ వ్యాపార సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యల్లటూరు



రాజంపేట. మహి న్యూస్. ఏప్రిల్ :30: కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, రాజంపేట మల్లూరు హైవే కడప తిరుపతి రోడ్డు లో నూతనంగా ప్రారంభమైన లవిష్ హోం ఇంటీరియర్స్ వ్యాపార సంస్థను ప్రారంభించిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్థానికంగా మన్నూరు కు చెందిన యర్రంశెట్టి చంద్రశేఖర్. యర్రంశెట్టి విద్యాధర్ లు





ప్రారంభించిన ఈ వ్యాపార సంస్థ ద్వారా కొంతమందికి ఉపాధి అందుతున్నందుకు మరియు ఈ సంస్థ విజయవంతంగా ఎదగాలని, దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, వినోద్ వర్మ , చింతల శివ , రామిశెట్టి శ్రీను, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనందరిపై ఉండాలని

## ఎం.పి మేడా రఘునాథ రెడ్డి,



రాజంపేట. మహి న్యూస్. ఏప్రిల్ :30: .వైయస్సార్ కడప జిల్లా,రాజంపేట నియోజకవర్గం. రాజంపేట పరిధిలోని భువనగిరిపల్లి గ్రామంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి



జయంతి మరియు బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మరియు తిరుపతి నియోజకవర్గం పరిధి పరిశీలకులు, ఎం.పి మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఆకెపాటి అనిల్ కుమార్ రెడ్డి, మరియు



నందలూర్ ఎం.పీ.పీ మేడా విజయ భాస్కర్ రెడ్డి స్వామివారి ఆశీస్సులు పొందుతూ, ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యసంపదలతో, ఆరోగ్యసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని స్వామివారిని వేడుకున్నారు. స్వామివారి కృపాకటాక్షాలతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని, ప్రతి కుటుంబం ఆనందంగా, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా అధ్యక్షులు ఏకల రాజేశ్వరి రెడ్డి, మేడా శ్రావణ్ రెడ్డి, భువనగిరి పల్లి వైసీపీ నాయకులు కంబాయిగారి నరసింహులు, సుబ్రహ్మణ్యం, మరియు ఆలయ ధర్మకర్తలు పూల హరిప్రసాద్, కావేరి. వెంకటరమణ, కంబాయి గారి సుబ్బ నర్సింహులు, మన్నేరు లక్ష్మీనరసయ్య నామాల రాజశేఖర్, మాజీ ఊటుకూరు సర్పంచ్ ఎం.ఎల్



నారాయణ, ముత్యాల తేజేశ్వర్, వైసిపి ఊటుకూరు స్టూడెంట్ కమిటీ ప్రెసిడెంట్ కొరివి హేమంత్, బండ్ల తేజేశ్వర్ కంబాయిగారి సురేంద్ర, ముక్కయ్య నరసింహులు, వైయస్సార్ సిపి అధికార ప్రతినిధి పాపినేని



విశ్వనాథ రెడ్డి, ఊటుకూరు ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, నల్లబోతుల ఈశ్వరయ్యగారు మేడా నాగేశ్వర్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com